తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
10 మే 2025
పేజీలు : 8
Follow :

# మంథని జెఎన్ టియూ ఇంజనీరింగ్ కళాశాలకు మహర్దశ



మంథని, (జనంసాక్షి) : ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 'టీసీఎస్ ఐయాన్' మంథని జెఎన్ టియు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసింది. టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్ కు అనుబంధ సంస్థ అయిన టీసీఎస్ అయాన్ ప్రారంభమైన తర్వాత దేశంలోని ఒక కళాశాల విద్యార్థుల శిక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే తొలిసారి. టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామితో మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయమై పలు దఫాలు చర్చించి మంథని కాలేజీని ఎంపిక చేసేందుకు ఒప్పించారు మంథని జెఎన్ టియు లోని అన్ని విభాగాల విద్యార్థులకు టీసీఎస్ అయాన్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కళాశాల నుంచి మొదట వంద మందిని ఎంపిక చేసి వారికి 20 వారాల పాటు స్వల్ప కాలిక కోర్సులు నిర్వహిస్తుంది. ఇందులో సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు ఆయా సబ్జెక్టులకు సంబంధించి నైపుణ్య శిక్షణలు ఉంటాయి. ముంబాయి నుంచి వచ్చే ఫ్యాకల్టీ నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్లైన్ మోడ్ లో శిక్షణ అందిస్తారు. ఈ కోర్సులన్నీ టీసీఎస్ ఐయాన్ పూర్తి ఉచితంగా అందిస్తుంది. సంస్థతో ఎంప్యానెల్ అయిన 3,000 కు పైగా కంపెనీలు శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతిభావంతులను ఉద్యోగ ఖాళీల్లో భర్తీ చేసుకుంటాయి.



## సింగరేణి సమస్యల పరిష్కారానికి సింగరేణి సీఎండీ,మంత్రి పొంగులేటితో భేటీ అయిన 'జనక్'..

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి సీఎండీ బలరాంనాయక్,సొంత ఇంటి పథకం అమలుకు రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సెక్రటరీ జనరల్ జనక్ప్రసాద్, ఐఎన్టీయూసీ ముఖ్య నాయకుల బృందం కలిశారు.హౌసింగ్ మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. సింగరేణిలో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)ని జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఐఎన్టీయూసీ ముఖ్య నాయకుల ప్రతినిధి బృందం కలిసింది.ఈ సందర్భంగా కార్మికుల ప్రయోజనాలపై పలు ముఖ్య అంశాలు పరిశీలనకు తీసుకువచ్చారు.ప్రధానంగా పెర్క్స్పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, కంపెనీ స్థాపన,అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్అదాలత్ మిగతా 2లో

## యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా..


- ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యాబోధన..
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..
- రామగుండం ఐటీఐ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..

**రామగుండం, జనంసాక్షి :**
యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధనకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ నీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆధునిక విద్యాబోధన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఏటిసి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐలో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ సందర్భనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కేటీఆర్, వాక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను ఉర్స్ ఉత్సవాలకు ఆహ్వానించిన ముస్లీం నాయకులు

**ఎల్లారెడ్డిపేట, మే 09,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో ఈ నెల 14, 15న జరిగే దర్గావళి దర్గా ఉత్సవాలకు రావాలని మాజీ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వాక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనిని శు క్రవారం హైదరాబాద్లో కలిసి ముస్లీం కమిటీ నాయకులు ఇన్విటేషన్ కార్డును ఇవ్వడం జరిగింది. మాజీ మంత్రి,



సిరిసిల్ల నియోజవకర్గ శాసన సభ్యులు కేటీఆర్ తప్పకుండా 15వ తేదిన వస్తానని హామి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వాక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుసేన్ని ఉత్సవాలకు 15వ తేదిన హాజరవుతానని అన్నారు. ఇన్విటేషన్ కార్డులు ఇచ్చిన వారిలో దర్గా ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు షేక్ అజీజ్, ముస్లీం కమిటీ మండల అధ్యక్షుడు షేక్ షాదుల్లా, ముస్లీం కమిటీ నాయకులు చాంద్‌పాషా, షేక్ సాహేబ్, షేక్ గౌస్, మహమ్మద్ జబ్బార్, సయ్యద్ జహంగీర్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ గౌస్‌లు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా 130 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 9 (జనంసాక్షి)**
బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చని,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, శుక్రవారం వెల్లడించారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 130 మొబైల్ ఫోన్లను సుమారు 20 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఇఐ వివరాలు సిఇఐఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత 3 రోజులలో ఈ టీం అధికారులు 130 ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా 130 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సబ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ బాలరాజ్ ను సంప్రదించి 8712686114 ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరని తెలిపారు.



## ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

ముస్తాబాద్ మే 9 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం మొర్రాయిపలే గ్రామానికి చెందిన మాజీ సర్పంచి సడిమెల సుజాత ఎల్లం ప్రతి సంవత్సరం ఇంటి పన్ను చెల్లిస్తూ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తూ, ఈ సందర్భంగా మాట్లాడుతూ మొర్రాయిపలే గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటిపన్ను నల్ల బిల్లు చెల్లించి పంచాయతీ అధికారులకు సహకరించాలి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,బిల్ కలెక్టర్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

**నాగిరెడ్డిపేట్,మే 9 జనంసాక్షి**
మండలంలోని జలాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు దారబోయిన కృష్ణ కుమారుడు సాయిబాబా వివాహ వేడుకలు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ముత్యాల రాఘవులు ఫంక్షన్ హాల్లో నిర్వహించడంతో అట్టి వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,జనార్ధన్ గౌడ్లు హాజరై వధువదులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,నాయకులు రాజిరెడ్డి,మంగలి యాదగిరి, కిషన్ రెడ్డి,జితేందర్ రెడ్డి,కిరణ్ కుమార్,బిట్ల మురళి, వెంకట్రాంరెడ్డి, సాయిబాబా, వంశీకృష్ణ గౌడ్, బాబురావు,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సింగరేణి సమస్యల పరిష్కారానికి సింగరేణి సీఎండీ,మంత్రి పొంగులేటితో భేటీ అయిన 'జనక్'..

నిర్వహించాలన్న విజ్ఞప్తి కూడా చేశారు.ఇక మరోవైపు రాష్ట్ర హౌసింగ్ , రెవిన్యూ శాఖ మంత్రిని కూడా బృందం మర్యాద పూర్వకంగా కలిసింది.సింగరేణి



కార్మికుల కోసం సొంత ఇంటి పథకం త్వరితగతిన అమలు చేయాలనే విజ్ఞప్తిని చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సమావేశానికి హాజరైన ప్రతినిధులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్‌రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్‌యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్,మహిళా అధ్యక్షురాలు శేషారత్నం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రవీందర్‌రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్‌రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు 2000 వేల జరిమానా విధింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 9 (జనంసాక్షి)**
హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు 2000 జరిమాన విధించినట్లు నేరం చేస్తేన నిందితులకు శిక్ష తప్పదని శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అభినందించారు, 2020 జులై 13న ఫిర్యాదు దారుడు నీరడి ముత్తన్న వీఆర్వో, సదాశివనగర్ ఇచ్చిన సమాచారం మేరకు, కామారెడ్డి నుండి నిజామాబాద్ వెళ్ళే జాతీయ రహదారి -44 రోడ్డులో కల్వర్ట్ కింద గుర్తు తెలియని మగ శవం కనిపించింది. శవం ముఖం నుండి ఛాతివరకు పూర్తిగా కుళ్లిపోయి మరణం అనుమానాస్పదంగా ఉంది అని పిర్యాది చేయడంతో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినది. పరిశోధనలో భాగంగా మృతుని కుటుంబ సభ్యులను, గ్రామస్తులను, ఇతర గ్రామస్తులను విచారించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం మరియు సిసి ఫుటేజ్ ఉపయోగించి గోల్కొండ రవికుమార్ అలియాస్ రవి అలియాస్ రవీందర్ తండ్రి నరసయ్యను నేరస్తునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందిని వివరించారు.మృతుడు అయిన యాడల అలియాస్ మాడల సతీష్ తండ్రి గురువయ్యను 2020 జులై 10న రవికుమార్ ఫోను చేసి ఇద్దరం కలుద్దామని చెప్పగా వారిద్దరూ సదాశివ నగర్ లో కలసి వైన్స్ దగ్గరికి వెళ్లి మద్యం కొనుగోలు చేసి సేవిస్తుండగా ఇద్దరికీ గొడవ జరిగింది.

మృతుడు అతని భార్యను, భార్య బంధువులను మరియు నేరస్తుని కూడా తరచుగా తిట్టడంతో అట్టి విషయం మనసులో పెట్టుకొని నేరస్తుడైన గోల్కొండ రవికుమార్ ఎలాగైనా మృతుడు సతీష్ ను చంపాలని మనసులో పెట్టుకొని ఆర్మూర్ వెళ్దామని నమ్మించి మర్కల్ ఎక్స్ రోడ్ వైపుకు వెళుతుండగా కల్వర్టు వద్దకు చేరుకోగానే మృతుడిని కల్వర్టు దగ్గర కూర్చోబెట్టి ఆపై వంతెన పై నుండి తోసి వేయగా మృతుడు వంతెన పైనుండి కింద పడిపోగా గాయాలు అయినవి. వెంటనే నేరస్తుడు రవికుమార్ కిందకు దిగి రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు.ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ జిల్లా న్యాయమూర్తి సిహెచ్. వి ఆర్ ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు మరియు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్, యస్ఐ నరేశ్ గారు,ప్రస్తుత బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రస్తుత సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, యస్ఐ రంజిత్. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య, ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సి డి ఓ ఎస్ రాజేశ్, సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా

**మేడిపల్లి ( జనంసాక్షి ) :**
జగిత్యాల జిల్లాలో మేడిపల్లి మరియు భీమారం మండలలో అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. సంబంధిత అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ లేకపోవడంతో తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ ఉండటం వల్ల ఇసుక డంపులను ఏర్పాటు చేసి రాత్రివేళలందు ట్రాక్టర్లు టిప్పర్లు జెసిబిల సహాయంతో పట్టణాలకు నేరుగా తరలిస్తున్నారు. అధికారులు మామూలుగా వ్యవహరించడంతో, సర్కారు వారి ఇందిరమ్మ ఇళ్ల పేర్లతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా కొనసాగుతుంది. కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా కాపాడవలసిన అధికారులే చోద్యం చూస్తున్నారు. పలు ప్రాంతాల్లో డంపులు ఏర్పాటు చేసుకుని దందాను కొనసాగిస్తున్నారు. రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధముగా అతివేగంగా నడుపుతూ భయాందోళన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా తాము ఆడిందే ఆట పాడింది పాట అన్నట్లుగా ఇసుక దందా కొనసాగుతుంది. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని మండలలా ప్రజలు కోరుచున్నారు.

## జొన్న కొనుగోలుపై విచారణ చేసిన ఏడీఏ

**పెద్ద కొడప్గల్ మే 09 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సొసైటీ వద్ద జొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బాన్సువాడ ఏడీఏ అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తదనంతరం మాట్లాడుతూ.. జొన్న కొనుగోలులో వచ్చిన ఆరోపణలపై విచారణ చేసినట్లు, నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఎకరాకు 32 క్వింటాలు జొన్న కొనుగోలు చేయాలని రైతులు ఏడీఏ అరుణకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ కిషన్, ఏఈఓలు రూప, రాజ్యలక్ష్మి, సునంద, సొసైటీ కార్యదర్శి సందీప్, సిబ్బంది, రైతులు ఉన్నారు.



## క్రీడాకారులకు పాలు,గుడ్లు,అరటిపండ్లు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 9 (జనంసాక్షి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు కరింనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడలోని బాలనగర్ కోర్ట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నా అండర్-14,16, 19,21 వయస్సు గల క్రీడా కారులకు శ్రీ రాజరాజేశ్వర క్యాటరింగ్ నిర్వాహకుడు పోలాస (వంటల)రాజేశం దాదాపు 150 మంది క్రికెట్ క్రీడాకారులకు పాలు,గుడ్లు,ఆరటి పండ్లు ఆందించారు. ఈలాంటి ఏ కార్యక్రమమైన నావంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. వేసవి కాలంలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని వారికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించాలని మాజి కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు.ఈ సమ్మర్ క్యాంపు నిర్వాహకుడు పెద్ది రాజు మాట్లాడుతూ ఈ యొక్క క్యాంపు నెలరోజుల పాటు కొనసాగుతుందని శిక్షణ పోందుతున్నా విద్యార్థులకు త్వరలోనే అండర్-14,16,19,21 క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను బట్టి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఆడించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఈ అవకాశం కల్పించినందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ,కరీంనగర్ జిల్లా క్రికెట్ ఆసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సినియర్ క్రికెట్ క్రీడాకారులు ప్రసాద్, పిల్లి నిఖిల్, టిల్లు, శ్రీకాంత్ రెడ్డి,రాజేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వామివారి కళ్యాణంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక మే 9 (జనంసాక్షి):** వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం గురువారం జరుగగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.ప్రతీ ఏటా వీణవంక పున్నం వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు నిర్వహిస్తుండగా దానిలో భాగంగా గురువారం ప్రముఖ వేదపండితులు గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరుగగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కళ్యాణానికి గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, గోవింద మాలధారణ, ఆంజనేయస్వామి మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిశెట్టి లత-శ్రీనివాస్,వోరెం భానుచందర్, ఆలయ కమిటీ అర్చకులు సతీష్, రామిడి శ్రీధర్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం

**కథలాపూర్, మే 9,(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ ఎంపీపీ ఎస్ మరియు ఎంపీపీ ఎస్(పిడబ్ల్యూ) తక్కలపల్లి గ్రామంలో చేపట్టడం జరిగింది. ఇట్టి బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకాని శ్రీనివాస్ మరియు జడ్పిహెచ్ఎస్ తకలపల్లి హెచ్ఎం రవీందర్ ఎంపీపీస్ హెచ్ఎం భారతి, జయలక్ష్మి సిబ్బంది బొమ్మన స్కూల్ నుండి హెచ్ఎం రవి, సాయి రెడ్డి,జెడ్పిహెచ్ఎస్ సిరికొండ నుండి చంద్రశేఖర రావు మరియు ఎంపీపీ ఎస్ నుండి సిహెచ్ విష్ణు మరియు అంగన్వాడీ టీచర్స్ స్థానిక మాజీ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**వీణవంక మే 9 శుక్రవారం(జనంసాక్షి):** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ఆలయకమిటి వారి సహకారంతో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం12 వ వారం మల్లారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు జంగ సంపత్ - చిలుకమ్మ దంపతులు జంగమణిదీప్, జంగమనోజ్, గోపాలమల్లయ్య అన్నప్రసాద వితరణచేసినారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం భక్తులు ఈ అమ్మవారి సేవలో తరించాలని ఇక్కడ ఎలాంటి ప్లాస్టిక్ గ్లాసులు,గాని పేపర్ ప్లేట్లు గాని వాడకుండా పర్యావరణాన్ని రక్షిస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా ఈవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ మాలదారులైన స్వాములు పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేసినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములు అయినారు.ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిపించిన వారి కుటుంబానికి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు ఇచ్చి చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సుజిత్ రావుని సన్మానించిన ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షులు



**ఇబ్రహీంపట్నం, మే 9(జనంసాక్షి):** పిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావ్ శుక్రవారం నాడు మండల కేంద్రంలోని గ్రామంలో ఎర్దండి గ్రామంలో శుభకార్యానికి హాజరై, అనంతరం ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షులు నల్లపు పోతరాజు శ్రీకాంత్ స్వగృహానికి వెళ్లి తేనేటి విందుకు ఆహ్వానించగా వెళ్లి, కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలకరించారు. అనంతరం నల్లపు శ్రీకాంత్ పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావ్, మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణ గోవర్ధన్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరిసాగర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేందర్, యండి సల్మాన్,ముద్దం ప్రశాంత్, మజ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్,భువనేశ్వర్ తదితరులు ఉన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు



**రాయికల్ మే 9(జనంసాక్షి):** ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్‌లో పహాల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు.ఇండియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,కుర్మ మల్లారెడ్డి,ఎలిగేటి అనిల్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ,గాజెంగి అశోక్, వాసం దిలీప్, చింతకుంట సాయికుమార్, బొమ్మకంటి నవీన్, సుమన్, భరత్,మహేష్,పవన్, అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ వాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈత వనానికి నిప్పు



**ముస్తాబాద్ మే 9(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో ఈత వనానం కాలినట్టు గౌడ సంఘం అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం . ఆవునూరు గ్రామంలో గౌడ కులస్తులు కులవృత్తి నమ్ముకుని జీవనం సాగిస్తున్న తరుణంలో వరి కొయ్య కాలు కుంటూ ఈత వనం. పూర్తిగా కాలిపోయింది. గౌడ కులస్తులకు ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

## ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి



**రాయికల్ మే 9(జనంసాక్షి):** ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకాలకు చేయూతనిచ్చే పథకాలను గతంలో మాదిరి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులను కుదించడానికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే అమలు చేయమని కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. 50% మంది లబ్ధిదారులకు పాన్ కార్డు లేవని, గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల చేయూత అందించేందుకు యువ వికాసం పథకాన్ని గతంలో మాదిరి అమలు చేయాలని కోరారు.

## గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షునిగా ప్రభాకర్ నియామకం



**హుజూరాబాద్, మే 9 (జనంసాక్షి):** హుజూరాబాద్ మండలం జూపాక గ్రామంలో శుక్రవారం ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షునిగా చేపూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సల్వాల రాకేష్, ఉపాధ్యక్షునిగా బాశబోయిన సమ్మయ్య, ఇంచార్జీగా బాషబోయిన రాజయ్య, డైరెక్టర్లుగా కుక్కల కిష్టయ్య, వంగపట్ల కొమురయ్య, చేపూరి మల్లమ్మ, బాషబోయిన ఐలమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులు, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యవర్గం సహకారంతో గొర్రెల పెంపకం దారుల అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షులు చేకూరి ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## ఆర్డిఓ కూతురు వివాహానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి మే 9 (జనంసాక్షి):** రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి శుక్రవారం వేములవాడ ఆర్డిఓ సోమ రాజేశ్వర్ లావణ్యల కూతురు హేమలత వేదాంత్ రెడ్డిల వివాహము ఆర్మూర్ పెర్కిట్ శ్రావణ్ కన్వెన్షన్ ఏసి ఫంక్షన్ హాల్లో జరగగా అట్టి వివాహ వేడుకకు హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట రుద్రంగి మండల పాత్రికేయులు తుమ్మనపల్లి నరేందర్ ఉన్నారు.

# సిబిల్ స్కోర్ ఆలోచన విధనాన్ని విరమించుకోవాలి

## ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్

**ఎల్లారెడ్డిపేట, మే 09,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలం రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాజన్నసిరిసిల్ల జిల్లా కోకన్వీనర్ నేరెళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో యువత దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్న తరువాత కొత్తగా సిబిల్ స్కోర్ అంటూ నిబంధన తీసుకురావడం లక్షల మంది యువత ఈ స్కీంకు దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. యువతకి ఉపాధి లేకపోవడం వల్ల ప్రైవేట్ కంపెనీలలో లోన్ ,బెట్టింగ్ రూపంలో అప్పులు తీసుకోవడం వల్ల వాటికి సిబిల్ స్కోర్ తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఆలోచనా విధానాన్ని విరమించుకోవాలని ఇలాంటి నిబంధనలు పెట్టకుండా యువత అందరికి ఉపాధి కల్పన ఈ పథకం ద్వారా ఇవ్వాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.





## 20న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనండి..

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి..**

గోదావరిఖని, జనంసాక్షి : మే 20న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెలో పెట్రోల్ బంక్‌లలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొనాలని పెట్రోల్ బంక్ యజమానులకు సీఐటీయూ గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నరని అన్నారు. పూర్వీకులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చారని అన్నారు. ఇవి అమలు అయితే కార్మికులు 140 ఏండ్ల క్రిందికి పోయి బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. ఈరోజుల్లో కనీస వేతనం 26 వేలు లేకుంటే కుటుంబం బ్రతికే పరిస్థితి లేదన్నారు. అందుకే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమ్మెలో పెట్రోల్ బంక్‌లలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య పాల్గొన్నారు.



## సీపీని కలిసిన డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మధు..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝాను పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగుండం పోలీస్ కమిషనరేట్లో శుక్రవారం కలిశారు. సిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝాకు పూల బొకే అందించి శాలువతో సన్మానించారు. ఎస్సీ, ఎస్టీలు అట్రాసిటీ కేసుల విషయంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిపి దృష్టికి తీసుకువెళ్లారు. సిపిని కలిసిన వారిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి, తాజా మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపరిండెంట్ ఈర్ల సురేందర్, దళిత సంఘాల నాయకుడు దాసరి సతీష్, తదితరులు ఉన్నారు.



## ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకి గ్రాండ్ టెస్ట్ నిర్వహణ

**యైటింక్లయిన్ కాలని మే 09 (జనంసాక్షి) :** సింగరేణి ఉన్నత పాఠశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకి గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎస్. అనిల్ కుమార్, హెచ్ఎం సుందర్ రావులు తెలిపారు. ఆర్జీ 2 ఏరియా జీఎం బండి వెంకటయ్య ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, సెక్టార్-3లో ఏప్రిల్ 10 నుండి నెల రోజుల నుండి ఉచిత పాలిసెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకి పాఠశాలలో నిజమైన పాలిసెట్ ఎగ్జామ్‌కి తీసిపోకుండా ఓ.ఎం.ఆర్. పద్ధతిలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించటం జరిగిందని తెలిపారు. వందకి పైగా విద్యార్థులు ఈ కోచింగ్‌లో భాగంగా శిక్షణ పొంది వారి నైపుణ్యాలని మెరుగుపరుచుకున్నారని తెలిపారు. కోచింగ్‌లో పాల్గొన్న విద్యార్థులకి రోజుల వారిగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇట్టి పరీక్షలు విద్యార్థుల సామర్థ్యాన్ని ఎంతగానో మెరుగుపరుస్తాయన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపోస్టర్ ఆవిష్కరణ



**యైటింక్లయిన్ కాలని మే 09 (జనంసాక్షి) :** ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాష్ట్రంలో సంఘటిత కార్మికులుగా కీలకపాత్ర పోషిస్తున్నటువంటి సింగరేణి కార్మికులు అందరూ కలిసి రావాలని సీఐటీయు బ్రాంచ్ కమిటీ కార్మికుల సమక్షంలో శుక్రవారం గోడ పత్రులు ఆవిష్కరించారు. ఆనంతరం బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 29 చట్టాలను 4 కోడ్స్‌గా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చేసిన బిల్లు ఆమోదించడానికి వ్యతిరేకంగా అన్ని యూనియన్లు, కార్మిక వర్గం ఇట్టి సమ్మెలో పాల్గొని ఐక్యతను చాటాలన్నారు. కార్మిక చట్టాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని తిప్పి కొట్టడానికి కార్మికులందరూ ఐక్య పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సీఐటీయు వైస్ ప్రెసిడెంట్ బీస రాంప్రసాద్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వినేష్, సంతోష్, రాజేందర్, తిరుపతి, కిషోర్, ఏ. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్స్ ఇవ్వక 1818 మందికి ఆగిన సింగరేణి పెన్షన్స్..

గోదావరిఖని, జనంసాక్షి : కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, కొత్తగూడెం రీజియన్ పరిధిలో సింగరేణిలో పనిచేసి దిగి పోయిన కార్మికులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో 1818 మంది పెన్షన్ దారులకు సింగరేణి పెన్షన్ ఆగిపోయిందని, సిఎంపిఎఫ్ అధికారులు సంబంధించిన పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ లు పొందే విధంగా తగు ప్రకటన చేసి పెన్షన్‌ను తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేసి దిగిపోయిన ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు గత సంవత్సరం మార్చి 8వ తేదీ నుంచి కనీస పెన్షన్ రూ. 1000 చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం-2005 అనుసరించి గోదావరి ఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్, కొత్తగూడెం రీజినల్ కమిషనర్ లకు లేఖలు వ్రాయడం జరిగిందని, అందుకు కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రజా సమాచార అధికారి పంపిన లేఖలో కొత్తగూడెం సీఎంపిఎఫ్ రీజియన్ పరిధిలో 2134 మందికి కనీస పెన్షన్ రూ. 1000 చెల్లిస్తున్నారని, కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి 18,111 మంది కోల్ పెన్షన్ పొందుతున్నారని, ప్రతి నెల పెన్షన్ దారులకు రూ. 20,06,15,726 చెల్లిస్తున్నారని, 1818 మంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించక పోవడంతో వారి పెన్షన్ నిలిచిపోయిందని వారిచ్చిన సమాచారంలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఇట్టి సమాచారం ఇచ్చిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ కొత్తగూడెం అధికారులకు



ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని 1818 మంది పెన్షన్‌దారులు ఆన్‌లైన్‌లో జీవన్ ప్రమాణ్ పత్రాన్ని సిఎంపిఎఫ్ అధికారులకు సమర్పించి పెన్షన్ పొందాలని ఆయన సూచించారు.

## 48వ డివిజన్‌లో మృతిచెందిన బర్రెను తొలగించారు..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం నగరపాలక సంస్థ 48వ డివిజన్ అడ్డగుంటపల్లిలో బైకం రుక్కమ్మ బర్రె చనిపోయింది. దాని దృష్టిలో పెట్టుకొని కార్పొరేటర్ పొన్నం విద్య-లక్ష్మణ్‌గౌడ్ 48వ డివిజన్ సూపర్వైజర్ దయానంద్ గాంధీకి ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. జేసీబీ, సిబ్బంది సహాయ సహకారాలతో మృతిచెందిన బర్రెను అక్కడి నుంచి తొలగించారు.



# డ్రగ్స్ నిర్మూలనకై మహిళలు కదలి రావాలి

**యువతలో మార్పు తల్లిదండ్రులతోనే సాధ్యం:హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**





**చిగురుమామిడి, మే 09(జనం సాక్షి)** అభివృద్ధి చెందిన నగరాలకు మాత్రమే పరిమితమైన మత్తు పదార్థాలు ఇప్పుడు గ్రామాలకు కూడా వ్యాపించి యువతరాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని, వీటిని కట్టడి చేయాలంటే మహిళల సహకారం ఎంతో అవసరమని, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను కుటుంబాలలో ఎదుగుతున్న పిల్లలకు వివరించడం ద్వారా వాటికి బానిసలు కాకుండా మహిళలు తోడ్పడతారని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలిపారు.మత్తు పదార్థాల నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో జేఏసీ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు చైతన్య గీతాలు ఆలపించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని, మండలంలో జరిగిన అవగాహన సదస్సుకు సహకరించిన సేర్ప్ సిబ్బందిని, మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వీనీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గీకురు రవీందర్, ఏపీఎం మట్టెల సంపత్, నియోజకవర్గం కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ, జేఏసీ బాధ్యులు వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్ ,తాళ్లపల్లి ప్రభాకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సిపిఐ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగర మల్లేశం, ఎస్సై జగదీశ్వర్, సీసీలు గంప సంపత్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, కొల హరిణి, వివోఏలు, సిఏలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణ పై..
# అధికారులతో కమిషనర్ అరుణశ్రీ సమావేశం..



**గోదావరిఖని, జనంసాక్షి :** పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అన్ని మున్సిపల్ సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు , రెవెన్యూ , పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వరదలు , అంటు వ్యాధుల ను నివారించడానికి నాలాల్లో పూడిక తొలగించి సాఫీగా ప్రవహించేలా చేయడం , ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ , తరలింపు , దోమలు పెరగకుండా నివారించడం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించి ప్రతి నెలా నగదు అవార్డు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారని వెల్లడించారు. ఆయన ఆదేశాల ప్రకారం ఉత్తమ సేవలందించిన కొందరిని గుర్తించి రెండు వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు. వార్డు అధికారులు డివిజన్ స్థాయిలో ప్రణాళికా రూపొందించుకొని మున్సిపల్ సేవలందిస్తున్న తీరు , క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు , అమలవుతున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే కంటే ముందే సమస్యను వార్డు అధికారులు గుర్తించి పరిష్కరింపజేసే ప్రయత్నం చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు , ఆహార భద్రతా కార్డుల అర్హుల జాబితా వెంటనే సమర్పించాలని అన్నారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ఐదు శాతం రాయితీ తో ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి వార్డు అధికారులు , సహాయకులు , రెవెన్యూ అధికారులు , సిబ్బంది సమష్టి కృషి కారణమని అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి మేమేంటో బహుకరించి ప్రశంసించారు . ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ రామన్ , డి ఇ ఇ హన్మంత రావు నాయక్ , , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , సానిటరీ ఇన్స్పెక్టర్ లు కిరణ్ , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ మండలానికి 11 లక్షల 86000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**నాగిరెడ్డిపేట్,మే 9 జనంసాక్షి**
మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సిఎంఆర్ఎఫ్ చెక్కులు 11 లక్షల 86 వేల రూపాయలు మంజురయ్యాయి.స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశం సారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెస్క్యూ శిక్షణ అందించడానికి మహిళా ఉద్యోగులకు ఎంపిక పరీక్ష

యైటింక్లయిన్ కాలని మే 09 (జనంసాక్షి) : సింగరేణి రెస్క్యూ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి, సంబంధిత విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల నుంచి సుసన్నద్ధమైన, ఆసక్తి గల ఉద్యోగులను ఎంపిక చేయాలని నిర్ణయించబడి శుక్రవారం ఎంపిక కార్యక్రమాన్ని మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు నిర్వహించారు. మహిళా గ్రాడ్యుయేట్ ట్రైనీలు, ఎలక్ట్రీషియన్లు, జనరల్ మజ్దూర్స్, బదిలీ ఉద్యోగులు 18 మంది మహిళా ఉద్యోగులు ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరైనారు, రెస్క్యూ పద్ధతులలో నైపుణ్యం పెంపు, అత్యవసర పరిస్థితులలో స్పందన తీరు అభివృద్ధి, రిస్క్ మేనేజ్మెంట్ నైపుణ్యాల అభివృద్ధి జ్ఞాపక పరీక్ష, శారీరక ఫిట్నెస్ పరీక్ష, ప్రథమ చికిత్స, వ్యక్తిగత ఇంటర్వ్యూ తదితర అంశాలపైన అభ్యర్థులకు ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ శిక్షణ ద్వారా, సంస్థ అత్యవసర సమయాల్లో అవసరమైన సేవలను అందించడానికి, జాతీయ. అంతర్జాతీయ రెస్క్యూ పోటీలలో సింగరేణి సంస్థకు ప్రాతినిధ్యం వహించడానికి మహిళా రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయడానికి వీలౌతుందని జనరల్ మేనేజర్ రెస్క్యూ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెస్క్యూ శిక్షణ కోసం మందమర్రి, కొత్తగూడెం ఏరియాలలో ఎంపిక కోసం ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈ నెల 13వ తేదీన భూపాలపల్లిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు: 48 మంది భూగర్భ ఉద్యోగులు, 7 మంది ఉపరితల ఉద్యోగులు ఈ ఎంపిక పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.. ఉపరితల, ఓపెన్కాస్ట్ మహిళా ఉద్యోగులు మూడు నెలలపాటు భూగర్భ శిక్షణ పొందేందుకు అభ్యర్థుల అభ్యర్థనను యజమాన్యం అనుమతించిందన్నారు. .సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ఐఆర్ఎస్ ఆలోచనలకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు ఉత్పత్తి కార్యకలాపాల నుండి రెస్క్యూ సేవల వరకు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనాలని తద్వారా మహిళా సాధికారతకు, సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, డివైఎస్ఇ మూర్తి, అడిషనల్ మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు అదనపు కలెక్టర్ డి.వేణు

- ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి 4 లారీల ధాన్యం తరలింపు

- ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఓదెల,మే 09(జనంసాక్షి) :**
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు నాలుగు లారీల స్టాక్ మిల్లులకు పంపుతున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాలశాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

